# తెలుగు కథ

విమర్శనాత్మక వ్యాస సంపుటి


పాలగుమ్మి పద్మరాజు

మధురాంతకం రాజారాం

పురాణం సుబ్రహ్మణ్యశర్మ

ఆర్.యస్.సుదర్శనం

శీలా వీర్రాజు

బీనాదేవి

# తెలుగు కథ

## విమర్శనాత్మక వ్యాస సంపుటి


ప్రచురణ :

**కృష్ణాజిల్లా రచయితల సంఘం**

సహకారంతో...

**ఆంధ్రసారస్వతసమితి**

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ గుర్తింపు పొందిన సంస్థ

**మచిలీపట్నం - 521 001**

**Telugu Katha**

*an Anthology of Critical Essays*
*on Telugu Short Story*

Approved by the Director of Public Libraries
A.P. Hyderabad

*Published by :*
Andhra Saraswatha Samithi,
Machilipatnam

*First Edition* : September, 1974
*Second Edition* : October, 1977
*Third Edition* : March, 2009
*Fourth Edition* : July 2013

© Andhra Saraswatha Samithi

*Title Design :* Seela Verraaju

*For Copies :*
Andhra Saraswatha Samithi
23/247/7, Batchupet
Machilipatnam - 521 001
Cell : 9908789405

and All Leading Book Shops
*e book : www.kinige.com*

*Printed at*
**Sri Sri Printers**
VIJAYAWADA - 520 002
Cell : 9490 634849

**Rs** : **100**

# మా కథ

ఇది తెలుగు కథ. ఇది తెలుగు కథల కథ.

తెలుగు కథల తీరుతెన్నుల గురించీ, పరిణామం గురించీ వివరించే ఈ పుస్తకం పాఠకులకూ, ఔత్సాహిక కథారచయితలకూ ఓ విజ్ఞాన సర్వస్వంగా వుండాలని మేము ఆకాంక్షించేము. తదనుగుణంగా 1974లో "తెలుగు కథ" పేరుతో ఆరుగురు ప్రసిద్ధులయిన కథారచయితలు – కథా విమర్శకులతో "ఆంధ్ర సారస్వత సమితి" ఈ గ్రంథాన్ని వెలువరించింది.

తెలుగు సాహిత్యంలో కథకి సంబంధించిన ఒక విజ్ఞాన సర్వస్వం ఈ "తెలుగు కథ". ఈ తరం కథా రచయితలకి, సహృదయులైన పాఠకులకే కాదు, భవిష్యతరాలకు కూడా ఇది ఒక ఆకర గ్రంథంగా నిలుస్తుందని నమ్ముతున్నాం.

నిజానికిది 39 సంవత్సరాల క్రితం మొదటి ముద్రణ పొందింది. ఆనాటి వరకు వెలువడిన తెలుగు కథలపైన చేసిన అధ్యయన సమీక్ష అయినా, ఈనాటికీ ఆ అధ్యయనాంశాలు శిరోధార్యంగానే వున్నాయి. ఇప్పటికీ ఆ అంశాలను పరిశీలించి పునశ్చరణం చేసుకోవాల్సిన అవసరం ఉందని భావించాల్సి వస్తోంది. ఎందుకంటే ఈ 40 సంవత్సరాల్లో ఇది నాల్గవ ముద్రణ పొందడమే ఇందుకు సాక్ష్యం.

**గుత్తికొండ సుబ్బారావు**
అధ్యక్షులు
కృష్ణాజిల్లా రచయితల సంఘం

**కొట్టి రామారావు**
అధ్యక్షులు
ఆంధ్ర సారస్వత సమితి

# ఇదీ వరుస....


| | | |
|---|---|---|
| శ్రీమతి బీనాదేవి | తెలుగు కథ - వస్తువు | 5 |
| శ్రీ పురాణం సుబ్రహ్మణ్యశర్మ | తెలుగు కథ - సామాజిక స్పృహ | 14 |
| శ్రీ మధురాంతకం రాజారాం | తెలుగు కథ - పాత్ర చిత్రణ | 22 |
| శ్రీ ఆర్.యస్.సుదర్శనం | తెలుగు కథ - శిల్పం | 37 |
| శ్రీ శీలా వీర్రాజు | తెలుగు కథ - శైలి | 47 |
| శ్రీ పాలగుమ్మి పద్మరాజు | తెలుగు కథ - వికాసం | 57 |

# తెలుగు కథ - వస్తువు

- శ్రీమతి బీనాదేవి

"అనగనగా ఓ రాజు, ఆ రాజుకి ఏడుగురు కొడుకులు. ఏడుగురూ వేటకెళ్ళి ఏడు చేపలెత్తెచ్చేరు... ఎండబెట్టేరు..." ఇది కథ కాదని ఎవరంటారు? ఎవరూ అనరు! కాని, ఇది ఈ నాటి కథ మాత్రం కాదు. తెలుగువాడు పుట్టినప్పటి నుండీ తెలుగు కథలున్నాయి. పూర్వం కూడా కాశీమజిలీ కథలు, పేదరాశి పెద్దమ్మ కథలు - ఒకటేమిటి - ఎన్నో రకాల కథలుండేవి. ఐతే ఆనాటి ప్రజలకి అక్షరజ్ఞానం లేదు. అమాయకత్వమే గాని అమానుషత్వం లేదు. అన్నిటికంటే ముఖ్యం - మనకున్నన్ని సమస్యలు వారికుండేవి కావు. ప్రజలందరికీ తినడానికి తిండి - ఉండటానికి ఒక కొంప, ఒళ్ళు దాచుకుంటానికింత గుడ్డ ఉండేవి. "లేదు" అన్న మాట చాలా అరుదుగా వినిపించేది. కడుపునిండా తిని కాళ్ళు జాపుకుని కథలు చెప్పుకొనేవారు, మరంచేత వాళ్ళకే కథైనా ఒకటే.

రాను రాను పరిస్థితులు మారేయి. కాలం మారింది. మనుషులు కూడా మారేరు. వారి మనసులు ఎదగడం ప్రారంభించేయి. సైన్సు దెవలెప్పై పుస్తకాలు, పత్రికలు వచ్చేయి. ప్రజల్లో అక్షరాలబ్బిన వారి సంఖ్య హెచ్చింది. పై వాటి కనుగుణంగా కథలూ మారేయి, వాటికి సాహిత్యంలో స్థానం ఏర్పడింది. ఒకప్పుడు కొంగుపర్చుకు పడుకున్న వారి కాలక్షేపం కోసం పనికొచ్చిన కథలు ఈనాడు సాంఘిక సమస్యల్ని చర్చిస్తున్నాయి. మనిషి జీవితానికి, సాహిత్యానికి, సంఘానికీ లంకె ఏర్పడింది. ఆనాటి కథలు ఊహలో పుడితే ఈనాటి కథలు జీవితంలో నుండి పుడుతున్నాయి. కథకీ కాలానికీ అవినాభావ సంబంధముంది. కథల్ని సృష్టించే శక్తి కాలానికుంటే, కాలాన్ని మార్చగలిగే శక్తి కథలు సంపాదించేయి. కాలక్రమేణా కథా వస్తువులో మార్పు వచ్చింది, దాని ప్రాధాన్యత హెచ్చింది.

ఒకడు అచ్చైన ప్రతి ప్రేమ కథనీ ఆత్రంగాను, ఆకలితోను చదువుతాడు.

మరొకడు ఆకలి కథలు కోసం ఆరాటపడతాడు. ఇంకొకడు సైంటిఫిక్ ఫిక్షనంటే సరదా!

వేరొకడికి సెక్స్ కథలంటే వీక్‌నెస్!

మా అమ్మ కొన్న పుస్తకాలన్నీ స్త్రీల వ్రత కథలే. నా చిన్నతనంలోనే అద్దెకు తెచ్చి టెక్స్టు పుస్తకాలో పెట్టుకొని చదివినవన్నీ డిటెక్టివ్ పుస్తకాలే!

రామాయణ, మహాభారతాలు అద్దాల బీరువాలో అందంగా ముస్తాబై కూర్చుంటాయి.

బైబిలు, భగవద్గీతలు పూజా మందిరాల్లోనూ, పేషెంట్ల పక్కల్లోను కానవస్తాయి.

మదన, మన్మథలు మంచాలమీద పరుపుల క్రింద దాగుంటాయి.

ప్రభుత్వం ఆకలి కథల్ని, కేకలి కథల్ని నిషేధిస్తుంది కాని మరోరకం వాటిని కాదు.

దేన్ని గురించి రాస్తే జ్ఞానపీఠ్ అవార్డులు వస్తాయో, దేన్ని గురించి రాస్తే జైలు వారంట్లు వస్తాయో అందరికీ తెలుసు.

కథా వస్తు ప్రాధాన్యత తెలుసుకుందికు పై విషయాలు చాలు, చాలకపోతే చెప్పేందుకింకేమీ లేదు.

అంచేత – విషయం మారుద్దాం!

ఏ ఒక్కరో, యిద్దరో చాలా విషయాల్ని గురించి చాలా గొప్పగా రాస్తారు.

ఏ కొద్దిమందో చాలా విషయాల గూర్చి రాసినా, కొన్నింటిని గురించి మాత్రమే గొప్పగా రాయగల్గుతారు.

చాలామంది అనేక విషయాల్ని గురించి రాస్తారు గాని దేన్ని గురించీ గొప్పగా రాయలేరు.

ఏ ఒక్కడూ అన్నింటిని గురించీ రాయలేడు!

మిలమిలా మెరిసే "వెన్నెల" చురచురా మండే "ఎండ" వడవడా కురిసే "వాన"ల్ని గురించి; స్మోక్ చేసే పులులు, షోకుచేసే పిల్లులు, పూజ చేసే మేకపిల్లలను గురించీ పెనుపాముని చంపే చీమల్ని గురించీ ఎవరు బడితే వారు రాయలేరు.

సూరిబాబు నవ్వుని గూర్చి, రగిలి లేచే "రవ్వ"ల్ని గూర్చి, బొంబాయి బస్సుని గురించి, రైలుపెట్టిలోని కార్నరు సీటు గురించీ అందరూ రాయలేరు.

రాసినా –

"చిత్రాలు" చిత్రించలేరు.

విచిత్రాలు వినిపించలేరు.

"సారా"లోని సారోని చూపించగల్గడం,

"సారో" లోని నీరోల వాయులీనాల మీద సైతం పల్కించగల్గడం అందరూ సాధించగల్గేది కాదు.

"బుక్కుల్ని" గూర్చి బుక్కులు రాయడం ఒక్కరు మాత్రమే చేయగలిగేరు.

వారే శ్రీ రాచకొండ విశ్వనాథ శాస్త్రిగారు!

"సృష్టి" ధర్మాన్ని వివరించి, క్రొత్త "విలువల్ని" ప్రతిపాదించి ప్రతిసృష్టికోసం పాటుపడుతూ, ఎంతో వస్తు వైవిధ్యాన్ని ప్రదర్శించి రాసిన ప్రతిదానికి రమ్యతను, ప్రయోజనాన్ని సిద్ధింపచేసి, శాస్త్రిగారు "రసన" రసానికి సోల్‌ప్రొప్రైటరయ్యేరు.

సగటు మనిషి జీవితం సమస్యల పుట్ట, మంటలమయం. ప్రొద్దునే మంచం దిగింది మొదలుకొని మళ్ళీ మంచం ఎక్కేవరకూ అడుగడుగునా సమస్యలే. క్షణక్షణం గండాలే. మామూలు మనిషి మనుగడే ఒక సమస్య. అలాంటి సామాన్య మానవుల బ్రతుకుల్లో జరిగే అతి సామాన్య సంఘటనల నుండి అసాధారణ కథల్ని పండించిన కథక చక్రవర్తి శ్రీ కుటుంబరావుగారు. మధ్యతరగతి జీవితాన్ని గూర్చి చాలా మంది కలాల నుండి సెంటిమెంటు కథలు వేగన్లకొద్దీ వచ్చేయి. కాని, కుటుంబరావుగారి కథలు వేరు. ఆయన కథల్లో సిల్లీ సెంటిమెంటుకి చోటు లేదు. ఉన్నదంతా సైంటిఫిక్ ఎప్రోచ్, సోషల్ కాన్షస్ నెస్. ఆయనకర్థం కాని, ఆయన డీల్ చెయ్యని మధ్యతరగతి సమస్యే లేదు.

ఒకనాడు "సెక్స్" అనే రెండక్షరాలు అనరానివీ, వినరానివీను. మనిషికి ఆకలి తరువాత ముఖ్యమైన సెక్స్ ఇన్‌స్టింక్ట్‌ని గూర్చి రాస్తూ, దాన్ని గూర్చి అనరానివీ, వినరానివీ ఏమీ లేవని బాహాటంగా చాటి చెప్పి సెక్సుని నడిబజార్లో "నగ్నం"గా చూపించి కథ(లాసినవారు శ్రీ చలం. అంతే కాకుండా ఆడది యెప్పుడూ మగవాడి సొత్తు, బానిస అనే బావాన్ని చీల్చి చెండాడి, ఆడదానికొక అస్తిత్వాన్నిస్తూ, సంఘం దుమ్ము దులుపుతూ కథ(లాసింది కూడా ఆయనే.

మధ్యతరగతి చైతన్యంతో వేదాంత ధోరణిలో సూడో ఫిలసాఫికల్ రచనలు చేసి పేరా సైకాలజీ పేరుతో పెర్వర్షన్స్ గూర్చి రాసి మొత్తానికొక క్రొత్తదనాన్ని ప్రదర్శించి ఎంతోమంది పాఠకుల మనసుల్లోనే కాకుండా, కొంతమంది రచయితల హృదయాల్లో సైతం స్థానాన్ని కల్పించుకున్నారు శ్రీ బుచ్చిబాబు.

తాత్విక చింతననీ, రాజకీయ ధోరణుల్ని కథల్లో ప్రవేశపెట్టి వాటికి అనువైన పాత్రల్నే ఎన్నుకొని, కొన్నిచోట్ల పాత్రల్నే వాటికనువుగా మార్చుకుని మంచి కథలనెన్నింటినో రాసేరు శ్రీ గోపీచంద్.

మొదట్లో మధ్యతరగతి జీవితాన్ని గూర్చి మామూలు కథలే రాసినా ఆ తరువాత్తరువాత "అలగాజనాన్ని" గూర్చి మేలిరకం కథల్ని అనితర సాధ్యమైన మార్గంలో రాసి అసమాన ప్రజ్ఞా పాటవాల్ని ప్రదర్శించేరు రామారావు మాస్టరుగారు. వీరికంటే చాలా ముందుగానే అట్టి వారిని గూర్చి అద్భుతమైన కథలు రాసిన కీర్తి మాగోఖలేది.

"శెబాసో"గా కథ(లాసిన చాసో, పగడ్బందీగా కథ(లాసిన పద్మరాజు, పిచ్చేశ్వరరావు

గార్లు, పసందైన కథల్రాసిన ముళ్ళపూడి, పురాణం శర్మలు, గమ్మత్తైన కథలు రాసిన ఆరుద్ర, తిలక్‌లు, రాసినంతలోనే వస్తు వైవిధ్యాన్ని, విశిష్టతను ప్రదర్శించేరు.

సంసారం ఒక సాగరం, దాన్ని ఈదడం ఎలాగో మహాప్రభో అని, ఈది ఈది అలసిపోయిన సంసారులకి అందులోని బాధల్నీ, కష్టాల్నీ మరిపించే మధుర సంఘటనల్నీ జ్ఞాపకము చేస్తూ, కష్టాల్లో కూడా ఆనందాన్ని చూడ్డం నేర్పుతూ దాంపత్యోపనిషత్తులు రాసేరు మునిమాణిక్యం. ఆయన కథలు చదివిన బ్రహ్మచారులకి ""పెళ్ళి చేసుకుంటే ఎంత బావుంటుంది!" అనిపిస్తుంది. సంసారులకు "మనం ఇన్నాళ్ళూ వీటినన్నింటినీ ఎలా మిస్సయ్యేం" అనిపిస్తుంది.

అరవయ్యో ఏట ఇరవయ్యో ఏడు జ్ఞాపకం వచ్చేటంత రొమాంటిక్ కథలు రాసేరు శ్రీ మల్లాది. రొమాన్సంటే యిదీ అని చెప్పగలిగింది అయనొక్కరే! ఆయన కథలు చదివితే విశ్వామిత్రుడికి, వశిష్టుడికీ కూడ ఒక్కసారి ఒళ్లు జలదరింపక మానదు. చెప్పేది రొమాన్సే అయినా మరికొంచెం తరచి చూస్తే కులతత్వాన్ని పోగొట్టటానికి కూడా ప్రయత్నించేరని తెలుస్తుంది.

ఆంధ్రదేశంలోనే కాకుండా యావత్ ప్రపంచంలోను, అత్తగారి పేరు చెబితే కోడళ్లకు హడల్! దేవుళ్ళని పెళ్లాడిన లక్ష్మీ సరస్వతులు కూడా అత్తాకోడళ్ళ వరస కారణంగా ఐకమత్యంగా ఉండలేకపోయేరు. "అష్టవంకర్లున్న కర్రైనా సరే అత్తగారి పేరు చెబితే నిటారుగా నిల్చుంటుందని" సామెత! "కొడుకు బాగుండాలి, కోడలు ముండ మొయ్యాలన్నది" అత్తగారి మనస్తత్వం. అలాంటి అత్తగారికి క్రొత్త అర్థం కల్పించి అత్తాకోడళ్ళ మధ్య సామరస్యాన్ని చిత్రిస్తూ కథలు రాసినవారు శ్రీమతి భానుమతి.

మధ్యతరగతి సంసారాల్ని, స్త్రీల సమస్యల్నీ నారీ దృక్పథంలో వీక్షించి, రచనలు చేసి, రెబెల్ రచయిత్రి అయ్యేరు రంగనాయకమ్మగారు.

వస్తుపరంగా ఎన్నింటినో స్వీకరించి, దేన్ని గురించి గొప్పగా రాయలేని వారెందరో ఉన్నారు. వారందరికీ నా వందనాలు.

కొన్నింటిని మాత్రమే వస్తువుగా స్వీకరించి కొన్నైనా మంచి కథలు రాసిన ఎందరో రచయితల్ని గూర్చి పూర్తిగా తెలియకపోవడం వల్ల, నా గురించి తెలిసినా రాసుకోవడం ఇష్టంలేకపోవడం చేత వారందరికీ యిక్కడ చోటు లేకుండా చేసేను. వారంతా నన్ను క్షమిస్తే, నేను కూడా నన్ను క్షమించేసుకుంటాను.

నాకొకసారి నాకంటే ముందుగా కథ వ్రాసినవారిని తల్చుకుంటే చిన్న అర్థం లేని జెలసీ కల్గుతూ ఉంటుంది.

గురజాడ ఎంత అదృష్టవంతుడు!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1954**

*** * ***